# దేవన్నపేటలోనే రజతోత్సవ సభ!

- బహిరంగ సభ కోసం స్థలం గుర్తించిన హరీశ్‌రావు
- గతంలో రెండుచోట్ల పరిశీలన
- నేషనల్ హైవే పక్కనే దేవన్నపేటలో స్థలం ఖరారు?


బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ నిర్వహణ కోసం వరంగల్ నగర శివారులో స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, చిత్రంలో సీనియర్‌నేతలు, కార్యకర్తలు

వరంగల్, మార్చి 14(నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్‌ఎస్ పార్టీ రజోత్సవ బహిరంగ సభ నిర్వహణ కోసం ఏర్పాట్లు మొదలయ్యాయి. వరంగల్ నగర శివారులోని దేవన్నపేట, కోమటిపల్లిలో సభ నిర్వహణకు అనువైన పరిసరాలను మాజీ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయభాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ స్థలం సభ నిర్వహణకు అనుకూలంగా ఉంటుందని బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు భావిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఈ ప్రాంతానికి అనుసంధానమయ్యే రవాణా వ్యవస్థ ఉన్నదని అభిప్రాయపడ్డారు. రజతోత్సవ సభకు వచ్చే లక్షాలాది మందికి రవాణ, తాగునీరు, ఇతర విషయాల్లో ఇబ్బంది లేనివిధంగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసేందుకు బీఆర్‌ఎస్ నేతలు అన్వేషిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ, ప్రత్యేక రాష్ట్రంలోనూ సెంటిమెంట్‌గా ఉంటున్న వరంగల్‌లో బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను లక్షలాది మందితో ఏప్రిల్ 27న నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ ఇప్పటికే నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సభ ఏర్పాట్లు, బహిరంగసభ వేదిక ఎంపిక కోసం హరీశ్‌రావు ఈ నెల 10న వరంగల్ నగర శివారులోని భట్టుపల్లి, ఉనికిచర్ల స్థలాలను పరిశీలించారు. శుక్రవారం మరోసారి వరంగల్‌కు వచ్చి బహిరంగ సభ నిర్వహణకు అనుకూలంగా ఉండే మరికొన్ని స్థలాలను పరిశీలించారు. బహిరంగసభల నిర్వహణలో బీఆర్‌ఎస్‌కు తిరుగులేని రికార్డు ఉన్నది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం సమయంలో బీఆర్‌ఎస్ వరంగల్‌లోని ప్రకాశ్‌రెడ్డిపేటలో 'తెలంగాణ మహాగర్జన' పేరుతో నిర్వహించిన బహిరంగసభ ఉద్యమ చరిత్రలోనే అతిపెద్ద సభగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, దేశానికి దిక్సూచిగా నిలిచేలా బీఆర్‌ఎస్ పరిపాలన సాగిస్తున్న సమయంలో 2017లో మరోసారి వరంగల్‌లోని ప్రకాశ్‌రెడ్డిపేటలో 'ప్రగతి నివేదన' పేరిట నిర్వహించిన బహిరంగ సభ ఎక్కువ మంది హాజరైన సభగా రికార్డులకు ఎక్కింది. పార్టీ ఏర్పడి 25 ఏండ్లు అవుతున్న నేపథ్యంలో లక్షలాది జనంతో వరంగల్‌లో మరోసారి భారీ బహిరంగసభ నిర్వహించేందుకు బీఆర్‌ఎస్ ఏర్పాట్లు చేస్తున్నది.



## అభిమాననేత ఆశీర్వాదం

మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం తన పుట్టిన రోజు సందర్భంగా ఎర్రవల్లిలోని వ్యవసాయక్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రశాంత్‌రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి, ఆశీస్సులు అందజేశారు. - మోర్తాడ్

# స్థాయిని దిగజార్చుకుంటున్న సీఎం రేవంత్

- కేసీఆర్‌కు స్టేచర్ చరిత్ర ఇచ్చింది
- ఎవరైనా ఒకరోజు మార్చురీకి పోవాల్సిందే
- కేసీఆర్ లేకుంటే.. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలకు తెలంగాణ జెండా ఉండేదా?
- రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కే నాగేశ్వర్



హైదరాబాద్, మార్చి 14 (నమస్తేతెలంగాణ): బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎవరూ హర్షించరని రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కే నాగేశ్వర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి ఇటువంటి సలహాలు ఎవరిస్తున్నారో తెలియడం లేదని, ఆయన తన స్థాయిని తానే దిగజార్చుకుంటున్నారని అన్నారు. గురువారం రాత్రి ఆయన ఓ టీవీ చానల్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్‌కు స్టేచర్ చరిత్ర ఇచ్చింది.. తెలంగాణ పోరాటమిచ్చింది.. ప్రజలు ఇచ్చారు అని చెప్పారు. ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన స్టేచర్ పోదని స్పష్టంచేశారు. తెలంగాణ రథసాధి కేసీఆర్ అని.. తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్రను కాదనేవారు ఎవరున్నారని ప్రశ్నించారు. అనాడు మలిదశ పోరాటంలో కేసీఆరే తెలంగాణ జెండా పట్టుకోకుంటే ఈ రోజు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నాయకులకు తెలంగాణ జెండా ఉండేదా? అన్నది గుర్తు చేసుకోవాలని చెప్పారు. అలాంటి మహా నేతను పట్టుకొని మార్చురీకి పోతారని మాట్లాడటం బాధాకరమని అన్నారు. ఎవరైనా ఏ రోజైనా మార్చురీకి పోవాల్సిందేననే వాస్తవం గుర్తుంచుకోవాలని చెప్పారు. ఏ రాజకీయ నేతకైనా అందులోనూ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తికి ఇలాంటి వ్యాఖ్యలు శోభనివ్వవని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి ఎందుకు నోరుజారుతున్నారో అర్థంకావడంలేదని అన్నారు. అధికారంలోలేని వ్యక్తిపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ప్రజలకు అహంకారంలా కనిపిస్తుందని పేర్కొన్నారు. రేవంత్ మాటలు ఆయనలో పెరిగిన అసహనం, అక్కసుకు నిదర్శనంగా ఉన్నాయని చెప్పారు.


సీఎం రేవంత్‌రెడ్డిపై హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్, బీఆర్‌ఎస్ నేతలు

# రేవంత్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- కేసీఆర్‌పై సీఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలు తగవు
- డైవర్షన్ రాజకీయాల కోసం చిల్లర మాటలు
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల ధ్వజం
- వివిధ పోలీస్‌స్టేషన్లలో రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదు


సీఎం రేవంత్‌రెడ్డిపై పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్‌రెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి14: బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై హైదరాబాద్ ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్‌రెడ్డి వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక, మంచిర్యాల జిల్లా కేంద్రాల్లోని పోలీస్‌స్టేషన్లలో కూడా సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ నాయకులు ఫిర్యాదులు చేశారు. ఫిలింగనర్‌లో దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ ఈనెల 12 రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణలోని రాజకీయ పార్టీల నడుమ ద్వేషాన్ని, హింసను ప్రేరేపించేలా ఉన్నాయని విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు ఉద్రిక్తతలు పెరగడంపాటు శాంతిభద్రతలను దెబ్బతీసేలా ఉన్నాయని ధ్వజమెత్తారు. స్టేచర్ నుంచి స్ట్రెచర్ మీదకు చేరుకున్నారని, అక్కడి నుంచి మార్చురీకి వెళ్తారంటూ చేసిన అవాంఛనీయ వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నేతలు కుర్వ విజయ్‌కుమార్, తొట్ల స్వామియాదవ్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, రాజు జేజోల తదితరులు పాల్గొన్నారు. పేట్ బషీరాబాద్‌లో శంభీపూర్ రాజు, కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎంగా పదేండ్లపాటు బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన కేసీఆర్‌పై రేవంత్ చేసిన అనుచిత వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఆయనపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి ఎదుటివారి వినాశనాన్ని కోరుకోవడం దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. దుబ్బాకలో పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు ఆస స్వామి, పర్స కృష్ణ, మల్లేశం గౌడ్, మంచిర్యాలలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, తోట తిరుపతి, ఎర్రం తిరుపతి, పడాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం

- తెలంగాణ తెచ్చిన మహానేతపై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం
- అసెంబ్లీని కౌరవసభలా మార్చిన కాంగ్రెస్
- డైవర్షన్ డ్రామాలో భాగమే జగదీశ్‌రెడ్డిపై వేటు
- మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): సబ్బండ వర్గాలను ఏకం చేసి పోరాడి తెలంగాణ సాధించిన మహానేత కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అనుచితవ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఖండించారు. ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను తట్టుకోలేకే అసహనంతో అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కోట్లాది మంది ఆరాధించే నేత కేసీఆర్ చావును కోరుకోవడం బాధాకరమన్నారు. వెంటనే ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్‌తో కలిసి మాట్లాడారు. పవిత్రమైన అసెంబ్లీని కాంగ్రెస్ కౌరవసభలా మార్చిందని విమర్శించారు. దళిత స్పీకర్‌ను అవమానించారనే సాకుతో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారని ఆరోపించారు. చట్టసభలు, దళితులంటే బీఆర్‌ఎస్‌కు ఎంతో గౌరవమని తెలిపారు. సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టి హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని గుర్తుచేశారు. ప్రజాసమస్యలను పక్కదారి పట్టించేందుకే శాసనసభలో కాంగ్రెస్ కపట నాటకాలకు తెరలేపిందని దుయ్యబట్టారు. గవర్నర్ ప్రసంగంలో పచ్చిఅబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా గొంతునొక్కుతున్నారని ధ్వజమెత్తారు. కిశోర్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికొదిలి ప్రతిపక్షాలను వేధించడమే పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. సీఎం రేవంత్ వెంటనే కేసీఆర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# మున్నూరుకాపులకు కాంగ్రెస్ తీరని అన్యాయం

- కులగణన సర్వే లెక్కలలో తక్కువ చేసి చూపారు
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాటి వాగ్దానాలను నిలుపుకోలేదు
- స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదు
- మున్నూరుకాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య
- సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ



వేములవాడ, మార్చి 14: మున్నూరు కాపు సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య విమర్శించారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాసినట్టు శుక్రవారం ఆయన వెల్లడించారు. గతేడాది మార్చి 14న రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాపులను రాష్ట్ర సచివాలయానికి పిలిచి కార్పొరేషన్ ప్రకటించి నేటికి ఏడాది పూర్తయిందని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానంలో భాగంగా కార్పొరేషన్ ప్రకటించిన నేపథ్యంలో కాపు సమాజం మొత్తం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేసి ధన్యవాదాలు కూడా తెలిపినట్టు చెప్పారు. కాపు కార్పొరేషన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత అన్యాయం చేస్తుందని ఊహించలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కూడా అన్ని జిల్లా కేంద్రాల్లో బాలబాలికల వసతి గృహాల కోసం రెండెకరాల స్థలం కేటాయిస్తామని ప్రత్యేక జీవో కూడా ఇచ్చిన విషయానిన గుర్తుచేశారు. ఇప్పుడు మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్నూరు కాపులకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయారని మండిపడ్డారు. జనాభా ప్రకారం రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్న కాపులను కులగణన సర్వేలో ఐదో స్థానంలోకి నెట్టేశారని విమర్శించారు. ఇప్పుడు జనాభా ప్రాతిపదికన కాపులకు నామినేట్ పదవులు అడిగే అవకాశం లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పథకం ప్రకారమే కాపులకు ఒక్క ఎమ్మెల్సీ కూడా ఇవ్వలేదని, కాపు కార్పొరేషన్ పదవి కూడా అడిగే అవకాశం లేకుండా చేశారని దుయ్యబట్టారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమను ఓట్లను అడిగే హక్కును కోల్పోతారని ఆ లేఖలో స్పష్టంచేశారు. ప్రస్తుతం ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.


ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలోకి పంపే ముందు అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను పరిశీలిస్తున్న అధికారులు

# 21 రోజులైనా లభించని ఏడుగురి ఆచూకీ

## ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో కొనసాగుతున్న సహాయ చర్యలు

అచ్చంపేట రూరల్, మార్చి 14: ఎస్‌ఎల్‌బీసీలో సొరంగంలో ఏడుగురు కార్మికులు గల్లంతై 21 రోజులు గడుస్తున్నా వారి ఆచూకీ లభించలేదు. దీంతో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వాటి పురోగతిపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోతోపాటు ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగించినట్టు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, కలెక్టర్ బదావత్ సంతోష్ వెల్లడించారు. బురదమట్టిని త్వరగా తొలగించేందుకు 30 హార్స్‌పవర్ సామర్థ్యం కలిగిన లిక్విడ్ వాక్యూమ్ పంపు, ట్యాంక్‌తో కూడిన మెషిన్‌ను సొరంగంలోకి పంపినట్టు తెలిపారు. మ్యానువల్ డిగ్గింగ్‌కు బదులుగా అటనమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను వినియోగిస్తున్నామని, ఇది గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురద మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటికి తరలిస్తున్నదని వివరించారు. సహాయక చర్యల్లో ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, డీపీవో ఫిరంగి, ఆర్మీ, ఎస్‌డీఆర్‌ఎఫ్, ర్యాట్ మైనర్స్, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైడ్రా, అన్వీ రోబోటిక్, దక్షిణ మధ్య రైల్వే బృందం సభ్యులు పాల్గొంటున్నారు. కాగా, సహాయ చర్యలపై ఉన్నతాధికారులు చెప్తున్న మాటలకు, సొరంగం లోపల జరుగుతున్న పనులకు మధ్య పొంతన కనిపించడం లేదు. దీంతో శిథిలాల తొలగింపు మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నది. గల్లంతైన కార్మికుల ఆనవాళ్లను గుర్తించడంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించడం లేదని, బాధిత కుటుంబసభ్యుల రోదనలను పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.


Ministry of Micro, Small and Medium Enterprises, Government of India
MSME MICRO, SMALL & MEDIUM ENTERPRISES
JIA

GOVERNMENT OF INDIA
MINISTRY OF MICRO SMALL & MEDIUM ENTERPRISES

**MSME-DEVELOPMENT & FACILITATION OFFICE**
BALANAGAR, HYDERABAD
IN ASSOCIATION WITH
JEEDIMETLA INDUSTRIAL ASSOCIATION, HYDERABAD
*ORGANISES*

**Vendor Development Programme**
**ON 17th & 18th MARCH 2025**

VENUE : HOTEL TOURISM PLAZA, BEGUMPET, HYDERABAD

| | |
|---|---|
| OBJECTIVE | To provide vendor opportunities to MSEs and CPSUs, Govt agencies and large industries who will display their required components and items to be outsourced from MSEs so that potential MSEs can enrol themselves as Vendors with PSUs for their business development |
| FOCUSSED WITH | Central Public Sector Units and Government Departments. |
| SUPPORTED BY | Nationalised Banks and Industry Associations |
| Technical Seminar on 17th & 18th March 2025 10.00 AM - 5.00 PM | Central Public Procurement Policy of Govt. of India, Govt e-Market (GeM), Zero Defect Zero Effect (ZED), Procurement & Marketing Support (PMS), MSE-Cluster Development, and purchase procedures / vendor registrations with PSUs / Govt Organizations |
| Program Co-ordinator | Shri. S.V. Dasarath, Asst. Director, MSME-DFO, HYDERABAD |
| For more details & registrations contact | Shri. Akshay, Mob : 9948735898 / 7838103770 Office Phone : 040 - 23078131-32-33 (Off) Telefax : 040 - 23078857 Email : msmevdp22@gmail.com & dcdi-hyd@dcmsme.gov.in |



This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

**Format C-1**
(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**
(As per the judgment date 25th September, 2018, of the Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Dr. DASOJU SRAVAN KUMAR, Flat No. 906, Aditya Empress Heights, Shaikpet nala, Shaikpet, VTC Golconda, HYDERABAD-500008. TELANGANA.**
Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI**
(Independent candidates should write " Independent " here)
Name of Election : **BIENNIAL ELECTION TO TELANGANA LEGISLATIVE COUNCIL-2025.**
*Name of Constituency : **BY THE MEMBERS OF LEGISLATIVE ASSEMBLY(MLAs)**

I **Dr. DASOJU SRAVAN KUMAR** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No and dated | Status of cases(S) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | XVth ACMM Crimnal Court Complex at Nampally CC.No.10404 of 2023 | FIR NO. 304 of 2023 at Shainayath gunj Police Station | Pending | Sec.188 of IPC This is a Suo Motu Police case alleging that I was found along with the contesting candidate on 29th November 2023 at about 19.00 Hours at Sriram Colony, Begum Bazar, Hyderbad in violation of Model Code of Conduct during General Eelections-2023, Telangana. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(S) of order(s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| -- | -NA- | -NA- | -NA- |

*in the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.